



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్


మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శనివారం 01 నవంబర్ 2025 పేజీలు 07





## జాతీయ సమైక్యతకు నిదర్శనం
# సర్దార్ వల్లభభాయ్ పటేల్
### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల ప్రతినిధి,అక్టోబర్31, సూర్య మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి జాతీయ సమైక్యతకు నిదర్శనంగా నిలిచిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి ఐ.బి. చౌరస్తా వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమాన్ని డి.సి.పి.ఎ.భాస్కర్,మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా క్రీడా యువజన సర్వీసుల అధికారి హనుమంతరావులతో కలిసి ప్రారంభించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఐక్యం చేస్తూ జాతీయ సమైక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని అన్నారు. కుల,మత,వర్గ,వర్ణ, ప్రాంతీయ, సాంస్కృతిక విభేదాలు లేకుండా ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారని,భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. దాదాపు 530 రాష్ట్రాలను భారతదేశంలో విలీనం చేశారని, పౌర హక్కులు,రైతు ప్రయోజనాల కోసం కృషి చేశారని తెలిపారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగితే రాష్ట్రం,దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని,దేశభక్తి,సమైక్యత భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలిపారు. ప్రజల సంక్షేమం,దేశ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుల ఆశయాలను యువత సమిష్టిగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం,
# పోషణ మాసం వేడుకలు
### - జిల్లా కలెక్టర్ రాజార్షి షా


**ఆదిలాబాద్, అక్టోబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ ఐక్యత దినోత్సవం, పోషణ మాసం వేడుకలు శుక్రవారం ఆదిలాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి జిల్లా పరిషత్ హాల్ వరకు నిర్వహించిన ఐక్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ రాజార్షి





షా ప్రారంభించారు.విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు దేశం ఒకటే - మనసులు కలవాలి, పటేల్ మన ప్రేరణ నినాదాలతో ఉత్సాహంగా నడిచారు.

## ఆకాంక్షిత బ్లాక్‌లో మౌలిక వసతుల
# కల్పనకు చర్యలు
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ఆకాంక్షిత బ్లాక్ జిల్లాలోని తిర్యాణి మండలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. ( మిగితా..2లో )

# ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలి
### కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్






**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ అన్నారు.శుక్రవారం కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ కార్యదర్శి విభూ నాయర్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో ఎంపికైన పలు బ్లాకుల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా కొనసాగించాలని అన్నారు.వెనుకబడిన ప్రాంతాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చొరవ తీసుకోవాలని చెప్పారు.పలు సూచికలలో వంద శాతం పురోగతి సాధించాలని పేర్కొన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాలను నిరంతరం ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. అధికారులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేయాలని వివరించారు. విద్య, వైద్యం, పోషక లోపాల నిర్మూలన,వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పన,తదితర అంశాలలో మెరుగైన ప్రగతిని సాధించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గిరిజనాభివృద్ధి శాఖ అధికారి అంబాజీ, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియ
# సమర్థవంతంగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో నవంబర్ మొదటి వారం నుండి చేపట్టనున్న పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండలంలోని మహేశ్వరి కాటన్స్, శ్రీరామా జిన్నింగ్-ప్రెస్సింగ్ యూనిట్‌లను మండల తహసిల్దార్ జ్యోత్స్నతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ.కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల
### నిర్వహణకు అధికారులు
# సన్నద్ధం కావాలి
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




2లో

## అంగన్వాడి టీచర్లకు ప్రశంసా పత్రాలు

**తలమడుగు అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్:**

చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలోని శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు చేసి అతిథులను అలరించారు. అనంతరం తలమడుగు మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి టీచర్లకు ప్రశంస పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా మంజుల కు ప్రీస్కూల్ అవార్డు, రమణ కు పోషణ మాసం అవార్డు అందజేయడం జరిగింది. వారికి పలువురు అభినందనలు వ్యక్త చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మిల్కా,అదనపు కలెక్టర్ అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి .. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,అక్టోబర్31,సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్ లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాల పేరిట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని



పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలన్నారు. సుందరీకరణ పనులు చేపట్టి, మరుగుదొడ్లు, పెయింటింగ్స్, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాలలో గుర్తింపు పొందిన జిల్లాకు చెందిన ప్రముఖులతో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమ ప్రచారానికి సంబంధించి వీడియోలను రూపొందించాలని వివరించారు. జిల్లా ప్రజల నుంచి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం నిర్వహణ గురించి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానించాలనిసూచించారు. సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో శునకాల రాజ్యం..!

## - రోడ్లపై కుక్కల స్వైర విహారం
## - ప్రజల్లో భయం, ఆగ్రహం
## - పట్టించుకోని అధికారులు

**సిరికొండ, అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలో శునకాలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధులు, చౌరస్తాలు, మార్కెట్ ప్రాంతం ఎక్కడ చూసినా కుక్కల గుంపులు తిరుగుతుండటంతో మండల కేంద్రం ఇప్పుడు కుక్కల రాజ్యంగా మారిపోయింది. పగలే రోడ్లపై గుంపులు



గుంపులుగా తిరుగుతూ పాదచారులను, వాహనదారులను తరుముతున్న ఘటనలు రోజూ కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు వాహనదారులపై దాడి చేయడంతో ప్రమాదాలు తలెత్తుతున్నాయి.గతంలో కుక్కల కాట్లకు గురై ఆసుపత్రిపాలయిన ఘటనలు ప్రజల మదిలో ఇంకా మిగిలే ఉన్నాయి. మాంసం దుకాణాల వద్ద కుక్కల గుంపులు స్థిరపడి,చెత్త కుప్పల వద్ద దాక్కుంటున్నాయి. పంచాయతీ అధికారులు,పశుసంవర్ధక శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. చర్యలు తీసుకోవాలని ప్రజలు పలుమార్లు కోరినా వినికిడి లేదు."కుక్కల భయంతో పిల్లలు రోడ్డు దాటే స్థితి లేదు. రాత్రివేళ బయటకు రావడానికే భయపడుతున్నాం. ఎవరి కుక్కలైనా బాధ్యత లేకుండా వదిలేస్తున్నారు. అధికారులు నిద్రలేవాలి" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో జన్నారం లో 2కె రన్

**జన్నారం, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :**

భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం జన్నారం లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ ప్రారంభించారు. ఉదయం ఏడు గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అంగడి బజార్ వరకు 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ 2కె రన్ లో ఏఎస్ఐ లు గొల్లపల్లి శ్రీనివాస్, రాథోడ్ ఉమేష్, హెడ్ కానిస్టేబుల్ లు తుకారాం, దేవన్న, జాడి లింగన్న, జే. ఉత్తమ్, కానిస్టేబుల్ లు వెంకటేష్, సురేష్, శేఖర్, సంతోష్, శృతి, గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**కాసిపేట,అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ



బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్దర్ అలీ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఇంటర్మీడియట్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు



మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల – కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లను సందర్శించి ల్యాబ్, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించి విద్యా బోధన చేయాలని తెలిపారు. మండలంలోని రేగులగుంట, మల్కపెల్లి గ్రామాలలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి వంటశాలలు, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా బోధన అందించాలని, పాఠశాలలలో అవసరమైన మూత్రశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం, పోషణ మాసం వేడుకలు - జిల్లా కలెక్టర్ రాజార్షి షా

మొదటి పేజీ తరువాయి...

అనంతరం జిల్లా పరిషత హాల్లో జరిగిన సమావేశంలో కలెక్టర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి






పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆకట్టుకున్నాయి .అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ఏకీకరణలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన దూరదృష్టి, ధైర్యం మనందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, ఆలోచనలు ప్రతి భారతీయుడు అనుసరించాలని కోరారు. పటేల్ మార్గంలో నడిస్తేనే ఐక్యమైన భారత్ మరింత బలపడుతుందని తెలిపారు.పోషణ మాసం ప్రాధాన్యంపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పోషకాహారం ఎంతో అవసరం. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. స్థానికంగా లభించే పప్పులు, ఆకుకూరలు, పండ్లతో వంటకాలు తయారు చేసి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యవంతమవుతుందని, అందుకే అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ పోషణ మాసం, ఎక్తా దివాస్, దశముక్త భారత్ అంశాలపై అధికారులు, అంగన్వాడీ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన అంగన్వాడీ సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించిన కలెక్టర్, స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. "స్వస్థ భారత్ – పోషిత భారత్" అనే నినాదంతో రూపొందించిన ఫ్లెక్సీపై సంతకం చేసి కార్యక్రమానికి శుభారంభం చేశారు. సెల్ఫీ పాయింట్ వద్ద అధికారులతో కలిసి కలెక్టర్ ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి మిల్క, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

మొదటి పేజీ తరువాయి....

శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలంలో చేపట్టవలసిన మౌలిక వసతుల పనులపై విద్య, వైద్య-ఆరోగ్య, శిశు సంక్షేమ, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, రోగులతో వచ్చే సహాయకులకు వెయిటింగ్ గదులను నిర్మించాలని, రోగులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చాలని తెలిపారు. విద్యార్థుల కొరకు పాఠశాలలలో కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. రైతులకు వ్యవసాయ సాగు కొరకు నీటి వసతుల కల్పన కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, స్వయం సహాయక సంఘాలు సమావేశం అయ్యేందుకు భవన నిర్మాణాల అంచనాలు రూపొందించాలని తెలిపారు. ఆకాంక్షిత కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్,తిర్యాణి మండల అభివృద్ధి అధికారి మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 01 నవంబర్ 2025

### దేశ సమగ్రత కోసం కృషి చేసిన
## మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్
### - బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 31,సూర్య మేజర్ న్యూస్:**
ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఏక్తా దివస్ పురస్కరించుకొని శుక్రవారం మంచిర్యాల పట్టణంలో పలు కళాశాల విద్యార్థులతో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర



ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి,బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. దేశ సమగ్రత కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. వారు చేపట్టిన ఆపరేషన్ పోలో చర్యతో హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం అయ్యి హైదరాబాద్ కు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు.నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని రఘునాథ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొయ్యల ఎమాజీ,గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు,జోగుల శ్రీదేవి, అక్కల రమేష్,వైద్య శ్రీధర్,రాచర్ల సంతోష్, అమిరిశెట్టి రాజ్ కుమార్,కుర్రె చక్రవర్తి, అశ్విన్ రెడ్డి,మధువరపు వెంకట రమణ రావు, బియ్యాల సతీష్ రావు,ముదాం మల్లేష్, పచ్చ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకం గెలుచుకున్న అనిల్ అన్న యువసైన్యం

**తిర్యాణి, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**
ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందిస్తున్న అనిల్ అన్న యువసైన్యం గ్రామస్తుల విశ్వాసాన్ని సొంతం చేసుకుంది. తిర్యాణి మండలంలోని చెలిమెల కొల్లంగూడ గ్రామంలో యువసైన్యం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన హనుమాన్ ఆలయ పనులను సంస్థ వ్యవస్థాపకుడు జువ్వాజీ అనిల్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన టేకం లక్ష్మీకు మంజూరైన ఇంద్రమ్మ ఇల్లు పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, సేవా కార్యక్రమాల అమలును తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవా



కార్యక్రమాలు సమాజాన్ని కలిపే శక్తులని, గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి యువసైన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం గ్రామ పటేల్ ఆత్రం భీం రావు మాట్లాడుతూ మా గ్రామ అభ్యర్థన మేరకు హనుమాన్ ఆలయ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి, గ్రామ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినందుకు జువ్వాజీ అనిల్ గౌడ్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగెల అమర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొక్కెనపల్లి సాయికిరణ్, యువ ఉపాధ్యక్షులు పులిశెట్టి రాజశేఖర్, మాజీ సర్పంచ్ కుర్సెంగా బాధిరావు, వెడ్మా శంకర్, వల్క రాంచందర్, రంజిత్ గౌడ్, ఆత్రం బక్కు, టేకం గంగారం, పూసం రాజు, ఆత్రం భీమారావు, టేకం మాణిక్రావు, టేకం కొండు, ఆత్రం రాజు, రాజేష్, భగవంతరావు, రాజు, మారు చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా 2 కె రన్

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జంగల్ హనుమాన్ ఆలయం దగ్గర నుండి కొమరం భీమ్ చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిఐ అజయ్ కుమార్, ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్జి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**నెన్నెల అక్టోబర్ 31,సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి నుంచి నెన్నెల మండలంలోని కర్జి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలు విద్యార్థులు గ్రామస్తులు కోరుతున్నారు. బస్సు సౌకర్యం లేక కళాశాలలో చదువుకోవాల్సిన విద్యార్థులు కూలీబాట పడుతున్నారు. మండల కేంద్రానికి, బెల్లంపల్లికి, వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు బస్సు సౌకర్యం లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మంచిర్యాల నుంచి కర్జి గ్రామానికి బస్సు సౌకర్యం ఉండేదని దాంతో కొద్దిరోజుల తర్వాత గిరాకీ లేదని సాకుతో బస్సును రద్దు చేశారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మహిళా బస్సు పథకం సైతం కర్జి మహిళలకు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్సును పునరుద్ధరించినట్లయితే కర్జి దమ్మిరెడ్డిపేట జంగల్పేట మన్నెగూడ లంబాడి తండా కుర్మాగూడెం గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపం
## సర్దార్ వల్లభాయ్ పటేల్
### జాతీయ సమైక్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి
### పోలీసు శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ"

**మందమర్రి, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**
భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి, భారతదేశ ఐక్యతకు ప్రతీక, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని "జాతీయ ఏక్తా దివస్" వేడుకల్లో భాగంగా శుక్రవారం మందమర్రి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతను చాటిచెప్పే "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. సిఐ శశిధర్ రెడ్డి



సారథ్యంలో పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరయ్యారు. స్థానిక సింగరేణి పాఠశాల మైదానం నుండి పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా వరకు చేపట్టిన రెండు కిలో మీటర్ల (2కే రన్) పరుగు పందెంను తహసీల్దార్ సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ లో పట్టణ పోలీసులు, విద్యార్థులు, యువతతో పాటు పలు రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ "ఐక్యతా స్ఫూర్తితో సమాజంలో శాంతి, సహకారం నెలకొల్పేలా ప్రజలు కృషి చేయాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివని, ఆయన దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని అన్నారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగానికి, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం అని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తోందని "రన్ ఫర్ యూనిటీ" ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యత సందేశాన్ని అందిద్దాం అని అన్నారు. కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 2కె రన్‌లో విజేతలైన అభిరామ్ (ప్రథమ), రాజేందర్-పోలీస్ కానిస్టేబుల్ (ద్వితీయ), నిరంజన్ (తృతీయ) లకు సీఐ, జీఎం, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో సింగరేణి అధికారులు, యోగా సభ్యులు, వాకర్స్ క్లబ్ సభ్యులు, సామాజిక సంస్థ సభ్యులు, పట్టణ యువత, విద్యార్థులు, మహిళలు, పట్టణ వాసులు భాగస్వాములయ్యారు.



### జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా
## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**నిర్మల్ అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**
భారత మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలో వేడుకలు జరిగాయి. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కార్యాలయంలో బీజేపీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు



లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు నిశ్చయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు యాతలం చిన్నారెడ్డి, కరిపే విలాస్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ బుర్ర రమేష్ గౌడ్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వొడిసెల అర్జున్,పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాజి శ్రావణ్, కార్యదర్శి గంజి రాజు, సీనియర్ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, నిరంజన్ రెడ్డి, దీక్షిత్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా
## పోలీస్ వారి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**
భారతదేశ ఉక్కు మనిషి "సర్దార్ వల్లభాయ్ పటేల్" 150 వ జయంతి సందర్భంగా "రాష్ట్రీయ ఎక్తా దివాస్" అను సందేశంతో "రన్ ఫర్ యూనిటీ" అనే నినాదం తో (2 కె రన్ ) లో పాల్గొనాలని రామకృష్ణాపూర్ పోలీసులు పిలుపునివ్వడం జరిగింది, ఇందులో పట్టణ ప్రజలందరు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. పోలీస్ వారు నిర్వహించిన ఈ (2కె రన్) స్థానిక ఠాగూర్ స్టేడియం నుండి మొదలై సూపర్ బజార్ మీదుగా కోదండ రామాలయం వద్ద గల ఆంజనేయుడి విగ్రహం వరకు కొనసాగింది, ఈ 2 కె రన్ లో పాల్గొన్న ప్రతిఒక్కరు దారి పొడవునా "రన్ ఫర్ యూనిటీ" అను నినాదం చేస్తూ ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా పెరుగెత్తారు, (2కె రన్ )ముగిసిన తర్వాత స్థానిక పట్టణ ఎస్సై. రాజశేఖర్ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, స్వాతంత్ర్యం తరువాత భారతదేశంలో "భారతదేశ ఉక్కు మనిషి"గా ప్రఖ్యాతిగాంచిన "సర్దార్ వల్లభాయ్ పటేల్ " అక్టోబర్ 31 150వ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" అను నినాదంతో రామకృష్ణాపూర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో (2 కె రన్) లో పట్టణ ప్రజలు,అన్ని రంగాల ప్రముఖులు,వివిధ శాఖల ఉద్యోగస్తులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులు. యువతి-యువకులు, ముఖ్యంగా విద్యార్థినులు అధిక సంఖ్యలో ఈ (2కె రన్)లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై.రాజశేఖర్ పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అదేవిదంగా క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ జి రాజు మాట్లాడుతూ.. "జాతీయ ఏక్తా దివాస్" వేడుకలను రామకృష్ణాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా జాతీయ సమైక్యతను చాటిచెప్పే "రన్ ఫర్ యూనిటీ" అనే కార్యక్రమాన్ని రామకృష్ణాపూర్ పోలీస్ విభాగం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినదని,ఇలాంటి మంచి కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వామ్యులను చేయడం హర్షించదగ్గ విషయం అనీ, దేశ సమైక్యతను చాటిచెప్పే కార్యక్రమాల నిర్వహణలో ఎల్లపుడు నేను, మా మున్సిపాలిటీ యంత్రాంగం సిద్ధంగా ఉంటామని తెలుపుతూ, రామకృష్ణాపూర్ పోలీస్ వారికీ అభినందనలు తెలిపారు. పట్టణంలోని ప్రముఖులు, నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపం, ఈ రోజు వారి జయంతి సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ వారు చేపట్టిన (రన్ ఫర్ యూనిటీ) అను కార్యక్రమం చాలా గొప్ప ఆలోచన అనీ, 2 కె రన్ లో మా అందరిని భాగస్వామ్యులను చేసినందుకు రామకృష్ణాపూర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణ ఎస్సై.. రాజశేఖర్, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ రాజు కలిసి స్థానిక పట్టణంలో గల బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినులు గతంలో జరిగిన క్రీడాపోటీలలో, పరుగుపందెంలో ప్రతిభ కనబరిచిన వారిని, వారి పి ఈ టీ మేడం ని పట్టణ సీనియర్ అథ్లెట్స్ ను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో రామకృష్ణాపూర్ పోలీసులతో పాటుగా పట్టణ ప్రజలు,నాయకులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి

**ఆదిలాబాద్, అక్టోబర్ 31,సూర్య మేజర్ న్యూస్**

ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద ఉదయం ఆరు గంటలకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు 5కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ పరుగును జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. మొదటగా వేదికనలంకరించిన పెద్దలు అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు దేశం ఐక్యతగా ఉండడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. తదుపరి ముఖ్య అతిథి అదనపు ఎస్పీ ఉట్నూర్ మాట్లాడుతూ దేశ ఐక్యత శక్తి , సమగ్రతను కాపాడే కర్తవ్యాన్ని మరోసారి నిబద్ధతతో కొనసాగించేందుకు పోలీసు వ్యవస్థ తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించిందని, ప్రజలు ఐక్యత శక్తిని విశ్వసించి, శాంతియుత సమాజాన్ని నిలబెట్టడంలో పోలీసులతో పాటు సహకరించాలని కోరారు. దేశ సమగ్రత ఐక్యతను, కాపాడడానికి కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ జయంతి జాతీయ సమైక్యత దినోత్సవం పేరుతో నిర్వహించడం జరుగుతుంది, ఈ సంవత్సరం యూనిటీ డే సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈరోజు జిల్లా కేంద్రంలో 5కె రన్ నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి విచ్చేసిన యువత విద్యార్థులు పోలీసు అధికారులకు అభినందనలు తెలియజేశారు. దేశ సమగ్రతను సర్దార్ వల్లభాయ్ పటేల్ కాపాడడానికి తన వంతు కృషి చేస్తూ స్వాతంత్ర భారతదేశానికి ఒకదాటిపై తీసుకువచ్చి భారతదేశ నిర్మాణానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. పోలీసు వ్యవస్థ సైతం స్వాతంత్ర భారతదేశాన్ని శాంతిభద్రతల పరిరక్షణలో కాపాడుతూ నిరంతరం ప్రజాసేవలో పాల్గొంటుందని తెలిపారు. ఉదయం 6 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నందు ప్రారంభమైన పరుగు పట్టణంలోని ప్రధాన కూడళ్లైనా కలెక్టర్ చౌరస్తా ఎన్టీఆర్ చౌక్ వినాయక చౌక్ నేతాజీ చౌక్ అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగి తిరిగి అదే మార్గంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంనకు చేరుకోవడం జరిగింది. విజేతలుగా నిలిచిన మొదటి 20 మంది పురుషులకు మరియు ఐదుగురు మహిళలకు ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, డివైఎస్ఓ, పట్టణ సిఐలు రిజర్వు ఇన్స్పెక్టర్లు రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## 2 కే రన్ లో పోలీసులతో పాటు యువకులు



**తలమడుగు అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్:**

దేశ అభివృద్ధికై ప్రజల హక్కులకై ఉద్యమించిన ఉద్యమకారులను ఏనాడు దేశ పౌరులు మరువద్దని ఎస్ఐ రాధిక అన్నారు. భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే స్వతంత్ర సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా తలమడుగు ఎస్ఐ రాధిక ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ నుంచి కొత్తూరు వరకు 2కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెల్లవారుజామునుంచే మండలానికి చెందిన ఆయా గ్రామాల యువకులు పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్ద మొత్తంలో హాజరై ఈ యూనిటీ ఆఫ్ రన్ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఈ రన్ కార్యక్రమాన్ని ఒక ఆటల పోటీలుగా తలపించేలా పెద్ద మొత్తంలో యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు ఆయా పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డి. భాగ్యవతి

**మంచిర్యాల,అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుచున్న సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డి. భాగ్యవతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం మెనూ, సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. తరగతి గదులు, మూత్రశాలలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ వసతి గృహంలో అందిస్తున్న సదుపాయాలు, విద్యా బోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాయిగూడ ఆశ్రమ పాఠశాలలో 2కే రన్

### - యువతలో ఉత్సాహం - ఐక్యతకు నాంది

**సిరికొండ, అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరికొండ మండలంలోని రాయిగూడ ఆశ్రమ




పాఠశాలలో శుక్రవారం ఉదయం 2కే రన్ నిర్వహించారు. స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ రమేష్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. యువత సమాజంలో మార్పుకు దారితీసే శక్తిగా నిలవాలని సూచించారు. తదనంతరం రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అత్రం భాస్కర్, ఉపాధ్యాయులు విజయ్ ప్రకాష్, రామ్ కుమార్, గజానంద్, నాయక్, శంభు, అలాగే పోలీసు సిబ్బంది పండిత్, మహేందర్, మదన్, సంజీవ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్

**మంచిర్యాల,అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్న యు.డి.ఐ.డి./ సదరం శిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1, 3, 4, 6, 7, 10, 11, 12, 13, 14 తేదీలలో లోకో మోటార్/ఆర్థో, 17, 18 తేదీలలో వినికిడి లోపం సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో మీసేవ కేంద్రాలలో అక్టోబర్ 20వ తేదీ వరకు నూతనంగా నమోదు చేసుకున్న లోకో మోటార్/ఆర్థో, వినికిడి లోపం అభ్యర్థులు సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## చట్టాలపై అవగాహన పెంచుకుందాం

### - తహశీల్దార్ తుకారాం సూచన

### - సోన్‌పల్లిలో సివిల్ రైట్స్ డే

**సిరికొండ, అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

ప్రజలు చట్టాలపై అవగాహన తప్పక పెంచుకోవాలని తహశీల్దార్ తుకారాం అన్నారు. మండలంలోని సోన్‌పల్లి గ్రామంలో శుక్రవారం సివిల్ రైట్స్ డే




కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై అవగాహనతో పాటు సమస్యలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు ప్రతి ఒక్కరూ తెలుసుకుని, వాటిని సక్రమంగా పొందేలా చూడాలని ఆయన సూచించారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీ, కులదూషణల అంశాలపై అధికారుల ద్వారా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గణేష్, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ సూర్యకాంతం, అమోల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ

**నస్పూర్, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్:**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా, నస్పూర్ సిసిసి కార్నర్ వద్ద నస్పూర్ ఎస్సై యు ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం టూ కే రన్ ( రన్ ఫర్ యూనిటీ) నిర్వహించినారు. రాష్ట్రీయ ఏక్తా దివస్




2025 కార్యక్రమంలో భాగంగా సిసిసి కార్నర్ నుంచి, రాయల్ టాకీస్, వెంకటేశ్వర టెంపుల్, తెలంగాణ తల్లి విగ్రహం సీసీసీ కార్నర్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, దేశ ఐక్యమత్యానికి ప్రతీకగా, దేశ ప్రజలందరూ, కలిసికట్టుగా జరుపుకోవాలని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్య సాహసాలను సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐ అశోక్, పలువురు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

### - బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల, సూర్య మేజర్ న్యూస్**



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పటేల్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయమని అన్నారు. నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన, బ్యాంకుల జాతీయకరణ వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి, వ్యవహారపరంగా ఎలా ఉండాలనేదానికి ఇందిరా గాంధీ ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. అటు భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంలోని 565 సంస్థానాలను భారత ప్రభుత్వంలో ఆయన విలీనం చేయడం జరిగిందని గుర్తుచేశారు. దేశ ప్రజలను ఐక్యతా భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనీయుడని వారి ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రహీం భాయ్ ,ఆఫీసర్ , ఖలీల్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ వసీం,మూర్తుజా,సమీర్ ,ఫయీమ్ ,అలీం ,కొదురుపాక సురేష్కు మార్,గౌతమ్ ,నవీన్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , రాజన్న ,రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 01 నవంబర్ 2025

## తిర్యాణి పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్

**తిర్యాణి అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీలో భాగంగా తిర్యాణి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కె రన్ను ఏ ఎస్ఐ



రాథోడ్ నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో యువత, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ రన్ ద్వారా పటేల్ ఆలోచనలు, స్ఫూర్తి ప్రజల్లో ప్రతిధ్వనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్స్ ధరావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారం

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత నాణ్యమైన ప్రీ హాస్పిటల్ కేర్, బెల్లంపల్లి వాహనం సేవలు అందించిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భూమన్నకు ఉత్తమ ఉద్యోగుల సర్టిఫికేట్లను అందించారు. వాహన నిర్వహణ కోసం లక్సెట్టిపేట్ వాహనం యొక్క పైలట్లు




సత్తయ్య,గంగన్న, 102 అమ్మఒడి కెప్టెన్ శంకర్ గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలను అధిక సంఖ్యలో రవాణా చేయడం గురించి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇందులో భాగంగా డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ అనిత అదిలాబాద్ ఉమ్మడి ప్రోగ్రాం మేనేజర్ ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్ను ఎమర్జెన్సీ సేవలను నిర్వహించడంలో తెలంగాణలో జిల్లా ఉన్నత స్థాయికి చేరుకున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యా ల 108 జిల్లా అధికారి డి సంపత్ పాల్గొన్నారు.

## తనిఖీల పేరుతో వేధింపులు మానుకోవాలి

## -ఐక్య విద్యార్థి సంఘాలు

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 31,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్నత విద్యా సంస్థల్లో జరుగుతున్నటువంటి తనిఖీలు నిలిపివేసి, విద్యార్థుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాలు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8200 కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఫీజులు చెల్లించకుండా, ఫీజు బకాయిల్లో అక్రమాలు జరిగాయని తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురి చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం విద్యార్థుల ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో అనేకమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని వాపోయారు.యాజమాన్యాలు మాకు స్కాలర్షిప్లు రాలేదు,ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.విద్యార్థులు స్కాలర్షిప్లు విడుదల చేయాలని ఆందోళనలు చేస్తున్న తరుణంలో స్కాలర్షిప్ అక్రమాలు జరిగాయి అంటూ పేర్కొనడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తనిఖీల పేరుతో వేధింపులు మానుకొని విద్యార్థులకు సంబంధించినటువంటి పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ టీ వి యూ వి,రేగుంట క్రాంతి కుమార్(టీవీఎస్),చిప్పకుర్తి సతీష్ మాదిగఎం ఎస్ ఎఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలకు ప్రింటర్ బహుకరణ

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అదే కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న మహమ్మద్ హమీద్ 14వేల రూపాయల విలువ గల ప్రింటర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిబ్బంది ఆయనను అభినందించినారు

## వ్యాస రచన పోటీలలో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థిని

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 31,సూర్య మేజర్ న్యూస్:**

పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా విద్యార్థులలో డ్రగ్స్ను ఎలా నివారించాలి అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఏ.ఆరాధ్య అత్యుత్తమంగా రాణించి



రెండవ బహుమతిని గెలుచుకుంది.శుక్రవారం నాడు ఆ విద్యార్థినికి గుడిపేట బెటాలియన్ కమాండెంట్ వెంకట్రామ్ రెడ్డి,ఇతర రిజర్వ్ ఇన్స్పెక్టర్లు జ్ఞాపికను అందజేశారు.శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు,ప్రిన్సిపల్ ఆయూబ్ దీన్,శ్యామ్ విద్యార్థినిని అభినందించారు.

## ఖానాపూర్ లో క్యాండిల్స్ ర్యాలీ

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా క్యాండిల్స్ ర్యాలీ ఎన్టీఆర్ చౌక్ నుండి పోలీస్ స్టేషన్ లోని అమరవీరుల స్థూపం వరకు నిర్వహించినారు. విధి నిర్వహణలో చనిపోయిన



పోలీసులకు నివాళులర్పించినారు. ఈ సందర్భంగా అమరులైన పోలీసుల సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, సిఐ అజయ్ కుమార్, ఎస్సై రాహుల్ గైక్వాడ్, ఖానాపూర్ పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకం తగ్గించటం పై అవగాహన

సోన్, అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్:

రాబోయే వేసంగి పంటలో అధిక యూరియా వాడకుండా యూరియా తగ్గించాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో గల రైతువేదిక లో శుక్రవారం యాసంగి లో యూరియా వాడకం తగ్గించటం గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించడంలో డీలర్లు కూడా పాత్ర పోషించాలని అన్నారు. యాసంగిలో మొక్కజొన్న పంట ఎక్కువగా సాగు అయ్యే అవకాశం ఉన్నందున యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలను గూర్చి వివరించడం జరిగింది. నానో యూరియా జీవన ఎరువుల వాడకం పెంచి యూరియా వాడకం తగ్గించడం గూర్చి చెప్పటం జరిగింది. ఎరువుల డీలర్లు నిబంధనలు తప్పకుండ పాటించాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో ఏవో వినోద్ కుమార్, ఏఈఓ ఉమా, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకాన్ని

## పకడ్బందీగా అమలు చేయాలి

### - లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళ మైనార్టీ యోజన పథకానికి సంబంధించి అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులను ఈ పథకం కింద ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా మైనారిటీ యోజన పథకం అమలు ద్వారా మైనారిటీ వర్గాల మహిళలకు ఆర్థిక సహాయాన్ని




అందించి, మహిళల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే పెంబి మండలంలో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం కింద ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరాలను అధికారులను అడిగి




తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఏరియాలో 65 శాతం బొగ్గు ఉత్పత్తి

## ఉత్పత్తి ఉత్పాదకపై సమీక్షా సమావేశం

### - ఏరియా జిఎం రాధాకృష్ణ

**మందమర్రి, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**



మందమర్రి ఏరియాలో అక్టోబర్ మాసానికి గాను నిర్దేశించిన లక్ష్యానికి 65 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం జిఎం కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం వివరాలను వెల్లడిస్తూ కేకే 5 గనిలో 20వేల టన్నులకు గాను 17242 టన్నులు 86శాతం, కాసిపేట గనిలో 19 వేల టన్నులకు గాను 12458 టన్నులు 66శాతం, కాసిపేట 2 గనిలో 16 వేల టన్నులకు గాను 12495 టన్నులు 78శాతం, శాంతిఖనిలో 10వేల టన్నుల గాను 6841 టన్నులు 68శాతం, కేకే ఓసీపి లో 1.8 లక్షల టన్నులకు గాను 1.9 లక్షల టన్నులు 61శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. భూగర్భగనులు కార్మికుల గైర్హాజర్ మూలంగా ఆశించిన బొగ్గు ఉత్పత్తి సాధించడం లేదని, రానున్న రోజుల్లో బొగ్గు ఉత్పత్తి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం అధికారులు, సూపర్వైజర్లు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా పర్సనల్ శ్యాంసుందర్, డీజీఎం ఈ, ఎం ఏరియా స్టోర్స్, ఎస్ సురేష్ డి.జి.ఎం ఎఫ్, ఎ ఆర్.వి ఎస్.ఆర్.కే ప్రసాద్, ఎస్.ఈ కిరణ్ కుమార్, సీనియర్ పి.ఓ శంకర్ పాల్గొన్నారు.

## కాసిపేట పోలీస్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' 2కే రన్

**కాసిపేట, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట పోలీస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు జెండా ఊపి 2కే రన్ ను ప్రారంభించారు. కార్యక్రమాను ఉద్దేశించి ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడాతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు.ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి

## - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా

**మంచిర్యాల బ్యూరో,అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచాలని, ప్రధానమంత్రి శ్రీ పథకం కింద పాఠశాలలకు విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు ఎ. ఎక్స్. ఎల్. ల్యాబ్, టి- స్టెమ్ ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా హాజరు నమోదు చేయాలని, అపార్ గుర్తింపు ప్రతి విద్యార్థికి ఉండాలని తెలిపారు. ప్రధానమంత్రి పోషణ్ పథకం క్రింద మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. ముఖ గుర్తింపు, మధ్యాహ్న భోజన పథకాలకు సంబంధించి వారాంతపు నివేదికలను నవీకరించి సమర్పించాలని తెలిపారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల వారీగా ఖాళీగా ఉన్న సీట్ల వివరాలతో నివేదిక అందించాలని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ ఉన్న బిల్లులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, యు - డైస్ పోర్టల్ లో నూతన పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలలో అవసరాలు, ఇతర వివరాల నమోదు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. గ్రంథాలయ గదులు, ఎల్. పి. జి. కనెక్షన్లు, వంటశాలలు, ఆరోగ్య పరీక్షలు ఇతర అన్ని అంశాలను ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఒక్క విద్యార్థికి రోజుకు 15 రూపాయల చొప్పున స్నాక్స్ పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు,




మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీగోడ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎ. ఎక్స్. ఎల్., ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాజెక్టు లో నమోదైన పాఠశాలలలో అమలు చేయడంతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దేశ సమైక్యతకు నాంది పలికిన

# నిర్మల్ పోలీస్ ఏక్తా రన్

### - ఏక్తా దివస్ సందర్భంగా నిర్మల్ పోలీస్ ఆధ్వర్యంలో 2కే రన్ ఘనంగా నిర్వహణ - జెండా ఊపి 2కె రన్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల - జాతీయ ఐక్యతకు నిదర్శనంగా నిర్మల్ పోలీస్ 2కె రన్

### విజయవంతం

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్.**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుపుకునే ఏక్తా దివస్ (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ ను,జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,జెండా ఊపి ప్రారంభించారు.నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన 2కే రన్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగింది.2కే రన్ అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సమైక్యత, ఐక్యత, సోదరభావం పట్ల ప్రతి భారతీయుడు కట్టుబడి ఉండాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు,




త్యాగాలు మన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన కృషి వల్లనే భారతదేశం ఒక ఏకైక దేశంగా ఆవిర్భవించిందని, ఆయన చూపిన మార్గంలో నడుస్తేనే నిజమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందని చెప్పారు.ఏక్తా దివస్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, పరస్పర గౌరవభావం పెంపొందించడం నిర్మల్ జిల్లా పోలీస్ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిలతో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు , ఆర్ ఐ లు,ఎస్ఐలు, ఆర్ ఎస్ ఐ లు,కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది,అలాగే పెద్ద ఎత్తున స్థానిక యువత, విద్యార్థులు, క్రీడాభిమానులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

### బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు

## సింగరేణిలో సైబర్ అవగాహన సమావేశం

**జైపూర్ అక్టోబర్ 31 సూర్య మేజర్ న్యూస్**

బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలలో సైబర్ మోసాల పై సంస్థలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎస్టిపిపి యాజమాన్యం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్టిపిపి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో సైబర్ మోసాల గురించి ప్లాంట్ ఉన్నత అధికారులు అవగాహన కార్యక్రమాన్ని




నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అపరిచిత ఫోన్ కాల్స్, మెసేజ్ లకు, ఇతర ప్రలోభాలకు గురి కావద్దని తెలిపారు.తెలియని వ్యక్తులకు మన వ్యక్తిగత సమాచారాన్ని అందించరాదన్నారు. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, మొబైల్ నెంబర్స్, ఈమెయిల్ ఐడిలు, బ్యాంకు డీటెయిల్స్, ఆధార్ నంబర్ లాంటి ముఖ్యమైన సమాచారాన్ని పంచుకోకూడదని కోరారు.మనం తెలియకుండా చేసే ఇటువంటి పనులే సైబర్ నేరగాళ్లకు ఒక ఆధారంగా పని చేసి తద్వారా మోసపోవడం జరుగుతుందని వివరించారు. తెలియని వ్యక్తులు సైబర్ లింకులు పంపిస్తే వాటిని ఓపెన్ చేయకూడదన్నారు.మన రోజువారీ కార్యక్రమాలలో ఇంటర్నెట్ వినియోగంలో అత్యాధునిక యాంటీవైరస్ సాఫ్ట్ వెర్ ని ఉపయోగించి, తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఘనంగా సన్మానం

**మందమర్రి, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వర్తించి బదిలీపై జీఎం (ప్రాజెక్ట్&ప్లానింగ్) కార్పొరేట్ కు వెళ్తున్న జి దేవేందర్ ను ఘనంగా సన్మానించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న దేవేందర్ కు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యమని అన్నారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ గా మందమరి ఏరియాలో దేవేందర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘు కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఉన్నతా




# పదవి విరమణ చేసిన

## ఉద్యోగికి ఘనంగా సన్మానం

**కాసిపేట, అక్టోబర్ 31, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట 1 ఇంక్లైన్ లో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొందిన జాడి శంకర్ ను యాజమాన్యం, యూనియన్ సంఘాలు ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాలు కాసిపేట గని లో కోల్ ఫిల్లర్ గా,హాలర్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. గని మేనేజర్ సతీష్ శాలువా,జ్ఞాపికను అందచేసి సన్మానించారు.అనంతరం గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్, ఐఎన్టియూసి కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్, సమ్మయ్య, కన్నయ్య,రాజన్న,టిబిజికెఎస్ పిట్ సెక్రెటరీ బైరి శంకర్ తదితరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్,డిప్యూటీ మేనేజర్ వెంకటష్,ఇంజనీర్లు రామకష్ణ,సంక్షేమ అధికారి మీర్జా జీషాన్, యూనియన్ నాయకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# పోషణ మాసం సందర్భంగా

# అంగన్వాడీ టీచర్లకు అవార్డులు

**సిరికొండ, అక్టోబరు 31 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అంగన్వాడీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సిరికొండ మండలం రిమ్మ గ్రామ పంచాయతీకి చెందిన పెందూర్ కొత్మ బాయి అవార్డు అందుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సరైన పోషణపై అవగాహన కల్పిస్తూ, గ్రామ ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచడంలో ఆమె కృషిని కలెక్టర్ ప్రశంసించారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లల శారీరక, మానసిక వికాసానికి పునాదని, ప్రతి గ్రామాన్ని ఆరోగ్యవంతంగా మార్చడమే మన లక్ష్యమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

